


# భయపడుడి

**మూలవాక్యము:- 1పేతు 2:17**

అందరిని సన్మానించుడి, సహోదరులను ప్రేమించుడి, **దేవునికి భయపడుడి,** రాజును సన్మానించుడి.

**గాలిని చూచి భయపడిన పేతురు ఇప్పుడు దేవునికి భయపడుడి అని చెబుతున్నాడు.**

**కీర్త 22:23** యెహోవా యందు భయభక్తులు గల వారలారా, ఆయనను స్తుతించుడి. యాకోబు వంశస్థులారా, మీరందరు ఆయనను ఘనపరచుడి ఇశ్రాయేలు వంశస్థులారా, మీరందరు ఆయనకు భయపడుడి.

**కొలస్సీ 3:22** దాసులారా, మనుష్యులను సంతోషపెట్టు వారైనట్టు కంటికి కనబడవలెనని కాక ప్రభువునకు భయపడుచు శుద్ధాంతఃకరణగలవారై శరీరమును మీ యజమానులైన వారికి అన్ని విషయములలో విధేయులై యుండుడి.

పై లేఖనాలు మనము దేవునికి భయపడాలని బోధిస్తున్నాయి.

## ❖ ఇంకా మనము దేనికి భయపడాలి:-

### 1. దేవుని గూర్చిన వార్త విన్నప్పుడు భయపడాలి:- హబ 3:2

యెహోవా నిన్ను గూర్చిన వార్త విని నేను భయపడుచున్నాను. యెహోవా, సంవత్సరములు జరుగుచుండగా నీ కార్యము నూతనపరచుము. సంవత్సరములు జరుగుచుండగా దానిని తెలియజేయుము. కోపించుచునే వాత్సల్యమును జ్ఞాపకమునకు తెచ్చుకొనుము.

**కీర్త 119:38** నీవిచ్చిన వాక్యము మనుష్యులలో నీ భయమును పుట్టించుచున్నది. నీ సేవకునికి దాని స్థిరపరచుము.

### 2. దేవుని న్యాయవిధులకు భయపడాలి:- కీర్త 119:120

నీ భయము వలన నా శరీరము వణకుచున్నది. నీ న్యాయవిధులకు నేను భయపడుచున్నాను.

❖ దేవునికి ఎందుకు భయపడాలి:-

1. ఆత్మను, దేహమును నరకములో పడద్రోయ గలవాడు గనుక:- మత్త 10:28

మరియు ఆత్మను చంపనేరక దేహమునే చంపువారికి భయపడకుడి గాని, ఆత్మను దేహమును కూడ నరకములో నశింపజేయగల వానికి మిక్కిలి భయపడుడి.

లూకా 12:5 ఎవనికి మీరు భయపడవలెనో మీకు తెలియజేయుదును; చంపిన తరువాత నరకములో పడ ద్రోయ శక్తిగల వానికి భయపడుడి, ఆయనకే భయపడుడని మీతో చెప్పుచున్నాను.

❖ దేవునికి (భయపడి) భయపడువారు చేయవలసిన కార్యములు:-

1. దేవుని ప్రజలకు సహాయము చేయాలి:- నిర్గమ 1:17

అయితే ఆ మంత్రసానులు దేవునికి భయపడి, ఐగుప్తు రాజు తమ కాజ్ఞాపించినట్లు చేయక మగ పిల్లలను బ్రదుకనియ్యగా

2. దైవసేవకుని యందు నమ్మిక యుంచాలి:- నిర్గమ 14:31

యెహోవా ఐగుప్తీయులకు చేసిన గొప్ప కార్యమును ఇశ్రాయేలీయులు చూచిరి గనుక ఆ ప్రజలు యెహోవాకు భయపడి యెహోవా యందును ఆయన సేవకుడైన మోషే యందును నమ్మికయుంచిరి.

3. దైవసేవకుని మాట వినాలి:- యెష 50:10

మీలో యెహోవాకు భయపడి ఆయన సేవకుని మాట వినువాడెవడు?వెలుగు లేకయే చీకటిలో నడుచువాడు యెహోవా నామమును ఆశ్రయించి తన దేవుని నమ్ముకొనవలెను.

4. దేవుని ఆజ్ఞలు, కట్టడలు గైకొనాలి:- ద్వితీ 6:2

నీ దేవుడైన యెహోవాకు భయపడి, నేను నీకాజ్ఞాపించు ఆయన కట్టడలన్నియు ఆజ్ఞలన్నియు నీ జీవిత దినములన్నిటను గైకొనుచు నీవు దీర్ఘాయుష్మంతుడగునట్లు మీరు స్వాదీనపరచుకొనుటకు ఏరు దాటి వెళ్లుచున్న దేశమందు  మీరు జరుపుకొనుటకు మీకు బోధింపవలెనని మీ దేవుడైన యెహోవా ఆజ్ఞాపించిన ధర్మమంతయు అనగా కట్టడలు విధులు ఇవే.

5. దేవునిని హత్తుకోవాలి:- ద్వితీ 10:20

నీ దేవుడైన యెహోవాకు భయపడి ఆయనను సేవించి ఆయనను హత్తుకొని ఆయన నామమున ప్రమాణము చేయవలెను.

**6. వినయముగా ప్రవర్తించాలి:- 1రాజు 21:29**

అహాబు నాకు భయపడి వినయముగా ప్రవర్తించుట చూచితివా? నాకు భయపడి అతడు వినయముగా ప్రవర్తించుట చేత ఆ అపాయము అతని కాలమునందు సంభవింపకుండ ఆపి, అతని కుమారుని కాలమునందు అతని కుటుంబికుల మీదికి నేను దాని రప్పించెదను.

**7. దాసుడైన సహోదరుని అమ్మకూడదు:- నెహె 5:8,9**

అన్యులకు అమ్మబడిన నా సహోదరులైన యూదులను మా శక్తి కొలది మేము విడిపించితిమి, మీరు మీ సహోదరులను అమ్ముదురా? వారు మనకు అమ్మబడవచ్చునా? అని వారితో చెప్పగా, వారు ఏమియు చెప్పలేక ఊరకుండిరి. మరియు నేను మీరు చేయునది మంచిది కాదు, మన శత్రువులైన అన్యుల నిందను బట్టి మన దేవునికి భయపడి మీరు ప్రవర్తింపకూడదా?

**8. దేవుని యెదుట సాగిలపడాలి:- మార్కు 5:33**

అప్పుడా స్త్రీ తనకు జరిగినది యెరిగి, భయపడి, వణకుచు వచ్చి ఆయన ఎదుట సాగిలపడి, తన సంగతియంతయు ఆయనతో చెప్పెను.

**9. దేవునికి (స్తోత్ర) బలులు అర్పించి మ్రొక్కుబళ్లు చెల్లించాలి:- యోనా 1:16**

ఇది చూడగా ఆ మనుష్యులు యెహోవాకు మిగుల భయపడి ఆయనకు బలి అర్పించి మ్రొక్కుబళ్లు చేసిరి.

**10. వాక్యమును నేర్పించుటకు జనులను పోగు చేయాలి:- ద్వితీ 31:12**

మీ దేవుడైన యెహోవాకు భయపడి యీ ధర్మశాస్త్ర వాక్యములన్నిటిని అనుసరించి నడుచుకొనునట్లు పురుషులేమి స్త్రీ లేమి పిల్లలేమి నీ పురములలో నున్న పరదేశులేమి వాటిని విని నేర్చుకొనుటకై అందరిని పోగు చేయవలెను.

**11. దాసుడైన సహోదరుని కఠినముగా చూడకూడదు:- లేవి 25:42,43**

ఏలయనగా వారు నాకే దాసులైయున్నారు, నేను ఐగుప్తులో నుండి వారిని రప్పించితిని; దాసులను అమ్మి నట్లు వారిని అమ్మకూడదు. నీ దేవునికి భయపడి అట్టి వానిని కఠినముగా చూడకుము.

**12. దాసుడైన సహోదరుని అమ్మకూడదు:- నెహె 5:8,9**

అన్యులకు అమ్మబడిన నా సహోదరులైన యూదులను మా శక్తి కొలది మేము విడిపించితిమి, మీరు మీ సహోదరులను అమ్ముదురా? వారు మనకు అమ్మబడవచ్చునా? అని వారితో చెప్పగా, వారు ఏమియు చెప్పలేక ఊరకుండిరి. మరియు నేను మీరు చేయునది మంచిది కాదు, మన శత్రువులైన అన్యుల నిందనుబట్టి మన దేవునికి భయపడి మీరు ప్రవర్తింపకూడదా?

**13. వృద్ధులను ఘనపరచాలి:- లేవి 19:32**

తలనెరసిన వాని యెదుట లేచి ముసలి వాని ముఖమును ఘనపరచి నీ దేవునికి భయపడవలెను; నేను యెహోవాను.

**14. వడ్డీ వ్యాపారము చేయకూడదు:- లేవి 25:35,36**

పరవాసియైనను అతిథియైనను నీ సహోదరుడొకడు బీదవాడై నిరాధారుడై నీ యొద్దకు వచ్చిన యెడల నీవు వానికి సహాయము చేయవలెను; అతడు నీ వలన బ్రదుకవలెను. నీ దేవునికి భయపడి వాని యొద్ద వడ్డినైనను తీసికొనకూడదు. నీ సహోదరుడు నీ వలన బ్రదుకవలెను.

**❖ దేవునికి భయపడు వారికి కలుగు ప్రతిఫలము:-**

**అపొ.కా 10:35** ప్రతి జనములోను ఆయనకు భయపడి నీతిగా నడుచుకొను వానిని ఆయన అంగీకరించును.

హెచ్చరిక:-

నహూ 1:5 ఆయనకు భయపడి పర్వతములు కంపించును, కొండలు కరిగిపోవును, ఆయన యెదుట భూమి కంపించును, లోకమును అందలి నివాసులందరును వణకుదురు.

ప్రియ చదువరీ, కొండలు, భూమి దేవునికి భయపడి వణుకుచున్నాయి. దేవునికి నీవు భయపడవా? ఈ లెంటులో దైవ భయము కలిగి జీవించడము నేర్చుకుందాం. దైవ భయము మీ అందరి జీవితాలలోనికి వచ్చును గాక... ఆమేన్..